# భవిత

# జ్యోతిష్యానికి.. వాస్తుకి.. సంబంధం ఉందా?

**నాది అశ్లేష నక్షత్రం, నేను 'పచ్చ' ధరించవచ్చా?**

**- కృష్ణకుమార్, కడప**

నక్షత్రం, రాశి, దశను బట్టి రత్నాలు ధరించరాదు. మీరు మీ పుట్టినతేదీ, సమయం, స్థలం తో పాటుగా మీ సంపూర్ణ జాతక చక్రాన్ని బట్టి మేము రత్నాన్ని నిర్దేశిస్తాము. అశ్లేష కనుక 'పచ్చ' ధరించుట అనేది సరైన పద్ధతి కాదు. మీ పూర్తి జాతకం, గ్రహస్థితుల ఆధారంగానే మీకు రత్నాన్ని చెప్పగలం.

**నేను రత్నాన్ని ధరించాలన్న ఆశతో నవరత్నాలు పెట్టుకోవాలనుకుంటున్నాను నవరత్నాలు ధరించవచ్చా?**

**- రామనాగ శర్మ, చిత్తూరు**

నవరత్నాలు అంటే 9 రత్నాలు. మీ జాతకానికి అందులో 2 లేక 3 రత్నాలే పనిచేస్తాయి కానీ మొత్తం 9 రత్నాలు మీకు ఉపయోగపడవు. ముందు జాతకచక్ర విశ్లేషణ చేయించుకున్న అనంతరం మీకు గరువర్గ రత్నాలు సరిపోతాయా? శిని వర్గమా? అన్నది నిర్ధారణ అయ్యాక అప్పుడు రత్నధారణ చెయ్యండి. 9 రత్నాలు అందరికీ పనికిరావు.

**నా పేరును బట్టి నాకు 'పడమర' దిక్కు బాగా కలిసివస్తుందన్నారు నిజమేనా?**

**- అన్నపూర్ణ, అత్తిలి**

మీ జాతకాన్ని బట్టి దిక్కుల్లో ఏ దిక్కు సరిపడుతుందో లెక్కగట్టి చెప్పాలి. కేవలం పేరును బట్టి (నామ నక్షత్రం ఆధారంగా) నిర్ణయించినపుడు అది జాతకానికి సరపడకపోతే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ముందు మీ జాతకాన్ని చూసి అప్పుడు చెప్పగలము. మీ జాతకరీత్యా మీకు 'పడమర' దిశ సరిపోలేదు. ఉత్తరం, తూర్పు మంచివి.

**నేను జ్యోతిష్యాన్ని నమ్మను. కానీ, వాస్తును నమ్ముతాను. తప్పా మేడం?**

**- సాయిప్రతాప రఘునాథ కిరణ్, వైజాగ్**

జ్యోతిష్యంలో ఒకభాగం వాస్తుశాస్త్రం. ఒకటి నమ్ముతాను, మరొకటి నమ్మను అనటం హాస్యాస్పదంగా వుంది. వాస్తు, జ్యోతిష్యం అనేవి కుటుంబం ఎదుగుదలకు రెండు కళ్ళ వంటివి. వాస్తులోని ప్రతిదిక్కుకి జ్యోతిష్యమునకు సంబంధం వుంది. జాతకం బాగుండకపోతే ఆ వ్యక్తి మాత్రమే ఇబ్బందిపడితే... వాస్తు బాగుండకపోతే... ఇంటిల్లిపాదీ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. వాస్తుపరంగా ఇల్లు కట్టాలన్నా, గృహప్రవేశం చేయాలన్నా ఒక ముహూర్తపరంగానే వెడతారా? లేక ఎప్పుడు పడితే అప్పుడే గృహప్రవేశం చేస్తారా? ఆ ముహూర్తమే జ్యోతిష్యం.

వాస్తులో ఆగ్నేయం శుక్రునికి, ఈశాన్యం గురు, కేతువులకు, తూర్పు రవికి, వాయువ్యం చంద్రునికి, ఉత్తరం బుధునికి, పడమర శనికి, నైరుతి రాహువుకి సంబంధించిన దిక్కులుగా చెప్తారు. మరి ఈ నవగ్రహాలు 'జ్యోతిష్యం'లో భాగాలే. వీటి ఆధారంగా జ్యోతిష్య శాస్త్రం నడుస్తుంది. జ్యోతిష్యం మీద ఆధారపడి వాస్తుశాస్త్రం వుంది.

**నేను 3 సం॥ క్రితం తూర్పు ముఖంగా ఇల్లు కట్టుకుంటున్నాను. కానీ, ఆశించిన ఎదుగుదల లేదు. చాలామంది తూర్పు మంచిదని అంటారు మరి ఎందుకు ఇలా అయ్యిందో చెప్పగలరు?**

**- సువర్ణప్రసాద్, భీమిలి**

'తూర్పు' అనేది 'రవి'కి చెందిన ముఖద్వారము. మీ జాతకానికి రవి గనుక బాధకుడు అయినట్లయితే ఆ ముఖద్వారం గల ఇంట్లోవుంటే ఇలాంటి ఇబ్బందులు తప్పవు. తూర్పు మంచిదే అయినా మీ జాతకానికి సరిపడాలి కదా!

**నా పుట్టిన తేదీ: 17-09-1957, మృగశిర నక్షత్రం, ధనుర్లగ్నం. నా ఆరోగ్యం గురించి చెప్పండి?**

**- బుజ్జక్క**

మీకు అర్ధాష్టమ శని నడుస్తున్నది 2012 దాకా వృత్తిపరంగా, ఉద్యోగపరంగా, ఆరోగ్యపరంగా చాలా ఇబ్బందులుంటాయి. శినికి సంబంధించిన పరిహారాలు పాటించాలి. శనిగ్రహ స్తోత్రం చెయ్యాలి. జపం చెయ్యాలి, క్రమశిక్షణగా ఉండాలి.

**పుట్టినతేదీ: 25-06-1992, సమయం 8.48ని॥, పుట్టింది హైదరాబాద్‌లో. నేను ఏ రత్నం, ఏ వేలికి ధరించాలి?**

**- వేణు, ఏనుకపల్లి, వరంగల్**

మీరు పగడం, పుష్యరాగం కలిపి కుడిచేతి వుంగర వేలికి ధరించాలి.

**పుట్టినతేదీ: 12-10-1992, సమయం సాయంత్రం 5.30-6 మధ్య కాలంలో. పుట్టింది వైజాగ్‌లో. నేను ఏ దిక్కున ముఖద్వారం కలిగిన ఇంట్లో నివాసం ఉండాలి? ఏ రత్నం ధరించాలి?**

**- నందకిరణ్, వైజాగ్**

మీది అశ్వినీ నక్షత్రం, మేషరాశి, మేషలగ్నం. మీరు కెంపు, పుష్యరాగం కలిపి కుడిచేతి వుంగరం వేలికి ధరించాలి. 'తూర్పు' గాని 'దక్షిణం' గాని ముఖద్వారం కలిగిన ఇంట్లో నివాసం ఉంటే మంచిది. మీకు ఎట్టి పరిస్థితు ల్లోనూ 'పడమర' దిక్కు పనికిరాదు, నీలం ధరించవచ్చు.

---

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

**పేరు :** ..............................

**పుట్టిన తేదీ :** ..............................

**పుట్టిన సమయం :** ......................

**పుట్టిన వూరు (మండలం) :** .............

**ప్రశ్న :** ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

**'భవిత'**
**'సూర్య' ఆదివారం**
*సూర్య ఆదివారం, సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33, ఫ్యాక్స్: 040 2360 0024*
sunday@suryaa.com

---

**డా॥ ఈడుపుగంటి పద్మజారాణి**
ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.ఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.ఎస్.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.
**జ్యోతిష్య వాస్తు పండితురాలు**
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814
www.padmajaastro.com

